వివాహం పేరుతో మోసం చేస్తున్న యువకుడి అరెస్టు

- నమ్మించి బంగారు ఆభరణాలతో పరార్
- నిందితుడిపై పలు కేసులు
- అరెస్టు చేసిన మార్కెట్ పోలీసులు

మన తెలంగాణ/సిటిబ్యూరో : సెకండ్ మ్యారేజీ మహిళలను వివాహం చేసుకుంటానని నమ్మించి వారి బంగారు ఆభరణాలు దోచుకుంటున్న నిందితుడిని మార్కెట్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 27 తులాల బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్, చెక్‌బుక్, క్రెడిట్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. ఎసిపి రవీంద్రర్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, నెడునూర్ గ్రామానికి చెందిన తుమ్మా మోహన్ రెడ్డి అలియాస్ శ్రీనాథ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. నిందితుడు పలు నేరాలు చేయడంతో కల్వకుర్తి, కందుకూరు, మాదాపూర్, చైతన్యపురి, మియాపూర్, గుంటూరు దిశ పిఎస్, మార్కెట్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. బాధితురాలికి నిందితుడు భారత్‌మ్యాట్రిమోనీ. కామ్‌లో పరిచయం అయ్యాడు. మహిళకు వివాహం అయి విడాకులు తీసుకుంది. నిందితుడు తన అసలు పేరు చెప్పకుండా శ్రీనాథ్ పేరుతో పరిచయం పెంచుకున్నాడు. వివాహం చేసుకుంటానని సికింద్రాబాద్‌లోని హోటల్ యాత్రి ఇన్‌కు రావాలని చెప్పాడు. దీనిని నమ్మిని బాధితురాలు తన వద్ద ఉన్న 27తులాల బంగారు ఆభరణాలు బ్యాగులో పెట్టుకుని వచ్చింది. హోటల్ ఉన్న సమయంలో బాధితురాలు బాత్‌రూమ్‌కు వెళ్లగానే నిందితుడు ఆమెబ్యాగులో ఉన్న బంగారు ఆభరాణాలతో పరారయ్యాడు. బయటికి వచ్చిన బాధితురాలు విషయం గ్రహించి మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

డివోర్స్‌డ్ మహిళలే టార్గెట్...

నిందితుడు మోహన్ రెడ్డి 2011లో వివాహం చేసుకున్నాడు. తర్వాత విడాకులైన మహిళలను టార్గెట్‌గా చేసుకుని వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు చోరీ చేసి పరారవుతున్నాడు. నిందితుడు వివాహం అయిన తర్వాత కల్వకుర్తిలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉదపాధ్యాయుడిగా పనిచేశాడు. ఆ సమయంలో పదోతరగతి చదువుకుంటున్న బాలికను లైంగికంగా వేధించడంతో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరించారు. తన సోదరుడు మర్‌రెడ్డి కారు విక్రయించమని చెప్పడంతో దానిని రూ.4, 50,000 విక్రయించి వచ్చిన డబ్బులతో జాల్సాలు చేసి మాదాపూర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో చేరాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కందుకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. హాస్టల్‌లో చేరిన తర్వాత తన రూమ్‌మేట్ వద్ద ఉన్న కంప్యూటర్, ల్యాప్‌టాప్, సోనీ స్పీకర్లు, వాచ్‌ను చోరీ చేసి వాటిని రూ.55,000కు విక్రయించాడు. తర్వాత అక్కడి నుంచి వెళ్లి దిల్‌సుక్‌నగర్‌లోని ప్రైవేట్ హాస్టల్‌లో చేరాడు. అక్కడ రూమ్‌మేట్ వివో బుక్ 15 ల్యాప్‌టాప్ చోరీ చేశాడు. షాదీ.కామ్‌లో పరిచయమైన మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమె క్రెడిట్ కార్డు తీసుకుని రూ.2,20,000 విలువైన జోయలూకాస్‌లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేశాడు. తర్వాత విజయవాడకు వెళ్లి అక్కడి హాస్టల్‌లో చేరాడు. షాదీ.కామ్‌లో పరిచయమైన మహిళను గొతం రెడ్డి పేరుతో పరిచయం పెంచుకున్నాడు. రెండు సార్లు హైదరాబాద్‌లో కలిశాడు. తర్వాత ఆమె క్రెడిట్ కార్డు తీసుకుని జోయాలుకాస్ జూవెల్లర్స్‌లో రూ.6,21,483 బంగారు ఆభరణాలు కోనుగోలు చేశాడు. తర్వాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పరారయ్యాడు. రెడ్డిమ్యాట్రిమోనిలో పరిచయమైన యువతికి తిరుమల విజయ్‌రెడ్డి పేరుతో సన్నిహితం పెంచుకున్నాడు. తర్వాత ఆమెకు ఫాల్స్ ప్రామిస్ చేసి రూ.9లక్షలు తీసుకుని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి బెంగళూరుకు పరారయ్యాడు.

అత్యాచారం కేసులో నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష

- బాలికకు రూ.5లక్షల పరిహారం
- తీర్పు చెప్పిన నాంపల్లి కోర్టు

మన తెలంగాణ/సిటిబ్యూరో : కన్న కూతురిపై అత్యాచారం చేసిన నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.5,000 జరిమానా విధిస్తూ నాంపల్లి 12 ఎఎంఎస్‌జే నాంపల్లి కోర్టు గురువారం తీర్పు చెప్పింది. పోలీసుల కథనం ప్రకారం...బాలిక తల్లి ఓ డిసెంబర్ 12,2022లో ఇంట్లో తల్లిదండ్రుల పక్కన నిద్రించింది. తల్లి ఓ ఆఫీస్‌లో పనిచేస్తుండడంతో ఉదయమే లేచి పనికివెళ్లి పోయింది. ఇదే అదునుగా భావించిన తండ్రి షేక్ రిజ్వాన్ బాలిక(11) నోరు మూసి అత్యాచారం చేశాడు. బాలిక నోటిని గట్టిగా మూయడంతో అరవలేకపోయింది. తర్వాత నిందితుడు బాలికను బెదిరించాడు. సాయంత్రం ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చిన తల్లికి బాలిక తన కడుపు నొప్పిగా ఉందని చెప్పింది. దీంతో అనుమానం వచ్చిన తల్లి కూతురిని జరిగిన విషయంపై ఆరా తీయడంతో బాలిక మొత్తం విషయం చెప్పింది. వెంటనే కూతురును తీసుకుని వెళ్లి చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే పోలీసులు బాలికను భరోసా కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టడంతో కోర్టు వాటిని పరిశీలించిన కోర్టు తీర్పు చెప్పింది. డిసిపి కవిత, ఎసిపి ప్రసన్న లక్ష్మి , ఇన్‌స్పెక్టర్ జోత్స్న కేసు దర్యాప్తును పరిశీలించారు.

కష్టాల్లో కనిపించని నేతలు ఓట్ల కోసం వస్తున్నారు

మహేశ్వరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి

మన తెలంగాణ/బాలాపూర్ : మహేశ్వరం ప్రజలు కరోనాతో పాటు వరదనీటిలో ఇండ్లు మునిగిపోయి కష్టాల్లో ఉన్న సమయాల్లో ఎక్కడా కనిపించని నాయకులు ఎన్నికలు రావడంతో ఓట్ల కోసం ఇప్పుడు ప్రజల ముందుకు వస్తున్నారని, సదరు నాయకులు వరదల్లో ట్రాక్టర్లపై తిరిగితే తాను మాత్రం మోకాళ్లలోతు నీళ్లలో పర్యటించి ప్రజలకు భరోసాను కల్పించానని నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి పట్లోళ్ల సబితఇంద్రారెడ్డి గుర్తుచేశారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్‌బస్టాండ్ వద్ద 8, 9, 10, 11 డివిజన్ల వాసులకు సంబంధించి బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో సబిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ పార్టీ నుండి పోటీచేస్తున్న అభ్యర్థి తాండూరులో తాను పార్టీటిక్కెట్ అడిగితే మహేశ్వరంలో ఇచ్చారని, ఇష్టం లేకున్నా పోటీచేస్తున్నట్లు చెప్పున్న ఆ నాయకుడు ఎన్నికలు అయ్యాక తిరిగి కనిపిస్తాడా అని ప్రశ్నించారు. చేవెళ్ల, మేడ్చెల్‌లలో చెల్లని రూపాయి మహేశ్వరంలో మాత్రం ఏవిధంగా చెల్లుతుందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. ముఖ్యంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని కాలనీలను బంజారాహిల్స్‌కు ధీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని, ఇక్కడి కాలనీల వాసుల ఆశీర్వాదాలు ఎన్నికల్లో తనకు కావాలని కోరారు. నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాలైన మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటిల్లో రూ.832 కోట్ల భారీనిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.జంట కార్పొరేషన్లలో ట్రంక్‌లైన్లు, నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. రూ.110 కోట్లతో నాళాల అభివృద్ధి, రూ.280 కోట్ల మిషన్ భగీరథ రెండోదశ నిధులతో నూతన పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. రూ.40 కోట్లతో పట్టణ ప్రాంతాల్లోని 11 చెరువుల్లో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.13 బస్తీదవాఖానాలతో పాటు 8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, రూ.2 వేల ఆసరా పింఛన్లు రూ.5 వేలు, రూ.4 వేలు ఉన్న వికలాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ.3 వేల ఆర్థికసాయం, రైతుభీమా తరహాలో రాష్ట్రంలోని 93 లక్షల మంది తెల్లరేషన్‌కార్డు దారులకు భీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులువురు బిఆర్ఎస్ కార్పొరేటర్లు, కోఆప్షన్‌సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ GHMC
EE-Divn.15 (SBZ), GHMC
NIT No. 33/EE/Divn-15/SBZ/GHMC/2023-24 తేది: 16.11.2023
పని పేరు: జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోన్, సర్కిల్-15 - 2023 ఎన్నికల కొరకు డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రం. టెండర్ మొత్తం: రూ. 28.18 లక్షలు, క్ర.సం. 1 ప్రారంభ తేది: 17.11.2023న ఉ. 11.00 గం.లకు, బిడ్ల స్వీకరణ కొరకు ఆఖరు తేదీ & సమయం: 20.11.2023న ఉ. 11.00 గం.ల వరకు. ఎన్. శ్రీనివాస్, కార్యనిర్వాహక ఇంజనీర్, సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి, సెల్ నెం. 9704456422. సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీర్ చిరునామా: డివిజన్-15, SBZ, జిహెచ్ఎంసి, అబిడ్స్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. తదుపరి వివరములు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.in లో చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, Divn.15 SBZ, GHMC
DIPR Ro No. 8331-PP/CL/ADVT/1/2023-24, Dt:16.11.2023.

కెనరా బ్యాంక్ Canara Bank
సిండికేట్ Syndicate
రికవరి సెక్షన్
రీజనల్ ఆఫీస్-2, హైదరాబాద్
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు.
మెట్టుగూడ బ్రాంచ్ (డిపి 0799), హైదరాబాద్
రుణగ్రహీత(లు) పేరు: శ్రీ ఎస్. శ్రీనివాస రావు, ఫ్లాట్ నెం. 202, వేదా కాజిల్, ఫ్లాట్ నెం. 32, సాయిపురి, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094 (రుణగ్రహీత). శ్రీమతి టి. రజత భర్త ఎస్. శ్రీనివాస రావు, ఫ్లాట్ నెం. 202, వేదా కాజిల్, ఫ్లాట్ నెం. 32, సాయిపురి, సైనిక్‌పురి, సికింద్రాబాద్-500094 (సహ-రుణగ్రహీత). తేది: 17.10.2023 నాటికి నిరర్థక ఆస్తి (ఎన్‌పిఏ)
రావలసిన బకాయి మొత్తము: రూ. 18,62,805.00 దానిపై తదుపరి వడ్డీ మరియు అనుషంగిక వ్యయాలు మరియు ఖర్చులతో. డిమాండ్ నోటీసు తేది: 26.10.2023
సెక్యూరిటీ/ల సంక్షిప్త వివరములు: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, తార్నాక క్రాస్ రోడ్స్, సదాశివనగర్ వద్ద గల మెహతాబ్ ఆర్కేడ్, ప్రెమిసెస్ నెం. 12-13-1282లో 1335 చ.గ.లలో 53 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో ఫ్లాట్ నెం. 302 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 303, దక్షిణం: ఖాళీ ప్రదేశము, తూర్పు: ఫ్లాట్ నెం. 301, పడమర: ఖాళీ ప్రదేశము. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఎస్. శ్రీనివాస రావు.
మా బ్రాంచ్ వద్ద మీరు వినియోగించుకున్న రుణాలకు సంబంధించి, వడ్డీ మరియు వ్యయాలు మొదలైన వాటితో పాటు పైన తెలిపిన చెల్లించవలసిన మిగులు బకాయితో నిరర్థక ఆస్తి(ల)గా వర్గీకరించినారు. మేము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సవివరమైన డిమాండ్ నోటీస్‌ను మీకు కొరియర్/తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ఇది వరకే పంపగా అందజేయబడకుండా మరియు బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది. 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనచో సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం రుణగ్రహీతలకు సొంతమైన సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనే మా ఉద్దేశ్యాన్ని మేము తెలియజేశాము. SARFAE-SI చట్టం క్రింద తదుపరి చర్య నివారించేందుకు పైన నిర్దేశించిన నోటీస్ తేది నుంచి 60 రోజులలోగ (1) మరిన్ని పూర్తి వివరాల కొరకు మీకు అడ్రస్ చేసిన అసలు నోటీస్/కవర్‌ను మరియు కొరియర్/పోస్టల్ అథారిటీస్‌చే జారీ చేయబడిన వాటిని దిగువ సంతకందారు నుంచి తీసుకోవాల్సిందిగా మరియు (2) వడ్డీ మరియు వ్యయాలు మొదలైన వాటితో పాటు మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా మీకు సూచించడమైనది.
తేది: 16.11.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

KVB Karur Vysya Bank
Smart way to bank
మణికొండ బ్రాంచ్, షాట్ నెం. 33, ప్రిండ్స్ కాలనీ, సెవెన్ టామ్స్ దగ్గర, డ్రీమ్ వ్యాలీ వెనుక, పుప్పాలగూడ, మణికొండ, హైదరాబాద్-500075
జప్తు చేసుకున్న కారు ఇ-వేలం
మా రుణగ్రహీతల యొక్క దిగువ తెలిపిన కార్లు/వాహనములు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన్న వేలం వేయుట కొరకు కొటేషన్లు కోరబడుచున్నవి. రుణగ్రహీతలు ఇచ్చిన బిల్లు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంక్ కార్లు/వాహనాలను జప్తు చేసుకున్నది మరియు అవి ఆఫ్‌లైన్‌లో తేది: 29.11.2023న వేలం చేయబడును.

క్ర.సం.	రుణగ్రహీత పేరు, ఖాతా నెం. మరియు బ్రాంచ్ పేరు	కారు వివరణ, రిజిస్ట్రేషన్ నెం./ మోడల్/ తిరిగిన కి.మీ.లు/ ఫ్యూయల్/ కలర్	రిజర్వు ధర & బయానా (18% జిఎస్‌టితో సహా)	వేలం సమయం	కార్లు/వాహనాల వివరములు కొరకు సంప్రదించాల్సిన నెం.
1	శేఖర్ యాదవ్ అరికె బ్రాంచ్: మణికొండ	HYUNDAI MOTOR INDIA LTD CRETA 1.4 CRDI E+ BSIV /TS07FZ5407/2018/187716 KMS/ DIESEL/ Chassis No. MALC181RLJM375602B	రూ. 4,30,000/- & రూ. 43,000/-	ఉ॥ 11.00 గంటల నుండి ఉ॥ 11.30 గంటల వరకు	9553204444 హన్మిత మేనేజ్‌మెంట్ సర్వీసెస్

అమ్మకం మొత్తం మరియు బిడ్ గురించుపై జిఎస్‌టి వర్తించును.
ఇ-వేలం యొక్క నియమం నిబంధనలు: 1) వేలము "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా", "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికపై, "ఆఫ్‌లైన్"లో నిర్వహించబడుతుంది. వేలం బ్యాంక్ ద్వారా నిర్వహించబడుతుంది. 2) అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు సమాచారం మేరకు చరాస్తులపై తాకట్టు రుణభారములు లేవు అయితే కాగోరు బిడ్డర్లు బిడ్డు దాఖలు చేసే ముందు వేలం చేయబడే చరాస్తి/ ఆస్తుల యొక్క తాకట్టు రుణభారములు, టైటిల్ మరియు చరాస్తుల ప్రభావం చూపించే/ క్లయిములు/ హక్కులు/బకాయిలకు సంబంధించి, తమ స్వంత, స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలం ప్రకటనలో బ్యాంక్‌కు సంబంధించి ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం ఉందను మరియు ఉన్నట్లుగా భావించరాదు. బ్యాంక్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతమున్న మరియు భవిష్యత్ తాకట్టు రుణభారములన్నింటితో చరాస్తి విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ ఏవేని మూడవ పార్టీ క్లయిములు/హక్కులు బకాయిలకు సంబంధించి ఏ విధంగాను బాధ్యతవహించరు. 3) రిజర్వు ధరలో 10% బయానాను కరూర్ వైశ్య బ్యాంక్, మణికొండ బ్రాంచ్ మేనేజర్ పేరున డిడి (డిమాండ్ డ్రాఫ్ట్) ద్వారా తేది: 28.11.2023న సా॥ 4.00గం॥లకు లేదా అలోగా చెల్లించవలెను. గెలుపొందిన బిడ్డరు పైన తెలిపిన ఖాతాకు సంబంధించి అదే రోజున వేలం తరువాత వెంటనే మిగిలిన మొత్తాన్ని చెల్లించవలెను. లేనట్లయితే ఇప్పటికే చెల్లించిన బయానా మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది మరియు చరాస్తి తిరిగి వేలం నిర్వహించుటకు బ్యాంక్ స్వేచ్ఛ కలిగి ఉంటుంది. 4) అమ్మకం బ్యాంక్ నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి ఉంటుంది మరియు ఏ కారణం తెలుపకుండా ఏదేని లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ కలిగి ఉంటుంది. 5) ఏ కారణం తెలుపకుండా గెలుపొందిన బిడ్డరును ప్రకటించే ముందు ఎప్పుడైనా వేలం ప్రక్రియ/టెండరును రద్దు చేయు స్వేచ్ఛ బ్యాంక్ కలిగి ఉంటుంది. 6) గెలుపొందిన బిడ్డర్ల పేరున వాహనమును బదిలీ చేయుటకు సంబంధించిన అన్ని అవసరమైన డాక్యుమెంట్లను బ్యాంక్ ఇస్తుంది. 7) వాహనములు 27.11.2023 & 28.11.2023న ప్రదర్శించబడును. 8) పాల్గొనుట కొరకు అభ్యర్థన/కిపైకి డాక్యుమెంట్లు/ బయానా చెల్లింపు రుజువు మొదలైనవాటిని పార్కింగ్ యార్డు వద్ద దాఖలు/ అప్‌లోడింగ్ కొరకు తేది మరియు సమయం: 28.11.2023న సా॥ 4.00గం॥లకు లేదా అలోగా. గమనిక: గెలుపొందిన కొనుగోలుదారు పార్కింగ్ ఛార్జీలు చెల్లించవలెను.
తేది: 16.11.2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కరూర్ వైశ్య బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్టేస్ట్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ -1 (కోడ్:05172), 2వ అంతస్తు, TSRTC కమ్ప్యూటర్ అమెనిటి సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ -500 095, తెలంగాణ రాష్ట్రం, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in
అనుబంధం-4-ఎ ఇ-వేలం అమ్మకపు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లోని నిబంధనలతో చదువబడుతూ చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన చరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/చార్జ్ చేయగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము తేది: 06.06.2023 నాటికి రూ.1,36,54,345/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల నలభై ఐదు మాత్రమే) + తేది: 07.06.2023 నుండి తదుపరి వడ్డీ మరియు వర్తించు చార్జీలతో సహా రుణగ్రహీత: మెస్సర్స్ ఆల్‌స్టో ఇండస్ట్రీస్, షెడ్ నెం. 15-30/1, ఫ్లాట్ నెం. సి-9/2, సర్వే నెం. 581/1, 582/2, 582 & 583, ఉప్పల్, హైదరాబాద్-500017, ప్రతినిధిగా భాగస్వాములు: శ్రీమతి పూజ మిత్రా, తండ్రి శ్రీ సురేష్ మిత్రా & శ్రీమతి సుధా మిత్రా, భర్త శ్రీ సురేష్ మిత్రా, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 502, సిరి రెసిడెన్సీ, లేన్-2, తార్నాక, హైదరాబాద్-500017 వారి నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన" తేది: 21.12.2023న అమ్మబడును.
ఐటమ్ ఐడి-SBIN77804930792: ఐటమ్‌ల సక్షిప్త వివరణ: పిల్‌ఫర్ ప్రూఫ్ క్యాప్స్ (ఫార్మా ఇండస్ట్రీలో మెడిసినల్ బాటిల్స్ కోసం ఉపయోగించేవి) తయారీ కొరకు మెషినరీ.
రిజర్వు ధర: రూ. 26,50,000/-, బయానా: రూ. 2,65,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
ఇ-వేలం తేది: 21.12.2023, సమయం: ఉ. 10.00 గం॥ల నుండి మ. 2.00 గం॥ల వరకు, (ప్రతి 10 నిమిషాలకు ఒకసారి అపరిమిత పొడిగింపుతో)
ఆస్తి తనిఖీ తేది & సమయం: 18.11.2023 నుండి 16.12.2023 వరకు ఉ. 11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల మధ్య
1) తదుపరి స్పష్టీకరణల కోసం అధీకృత అధికారి శ్రీ డి.జి. సురేష్ ఆత్రేయ, 9440201771, 6304516356 వారిని మరియు బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ MSTC లిమిటెడ్‌ను వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp వారిని కూడా సంప్రదించవలెను. హెల్ప్ లైన్ నెం. +91-033-40645207, 40609118, 40645316, 22831002, 22891401, 22891005, 22901004, 22895064, ఇ-మెయిల్ ఐడి: helpdesk@mstcindia.co.in ను ఇ-వేలం తేదీ కంటే ముందుగా సంప్రదించవలెను.
2) ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం ముగింపునకు ముందు MSTC వద్ద ముందస్తు బిడ్డు ధరావత్తును డిపాజిట్ చేయవచ్చును. ఇ-వేలం వెబ్‌సైట్‌లో అర్హత సమాచారం అప్‌లోడ్ చేసి మరియు MSTC's బ్యాంక్ ఖాతాలో చెల్లింపు స్వీకరించిన తరువాత మాత్రమే బిడ్డర్లకు ముందస్తు ధరావత్తు జమ అయినట్లు తెలుపబడును. బ్యాంకింగ్ ప్రాసెస్ ప్రకారం వీటికి కొంత సమయం పట్టవచ్చును, కావున బిడ్డర్లు వారి స్వంత ఆసక్తిపై ఆఖరి నిమిషంలో ఏర్పడు సమస్యలను నివారించుటకు ముందుగా ముందస్తు బిడ్డు ధరావత్తు సొమ్మును దాఖలు చేయవలసిందిగా కోరడమైనది.
3) అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయవలెను.
తేది: 16.11.2023, సం/- అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్,
ప్రదేశము: హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఆర్‌బి-1, కోఠి, హైదరాబాద్

జప్తుచేయబడిన వాహనాల ఇ-వేలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి-బలిజ నగర్, మన్సూరాబాద్ గ్రామం, సరూర్‌నగర్, హైదరాబాద్-500068.
క్రింద తెలిపిన మా రుణగ్రహీతల కార్లను "ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే" నిబంధనపై ఇ-వేలము వేయుట కొరకు ఇ-కొటేషన్లు కోరుతున్నారు. సదరు రుణగ్రహీతలు EMI's తిరిగి చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు వాహనాలను జప్తుచేసి మరియు వాటిని 28.11.2023న ఆన్‌లైన్ ద్వారా వేలం వేయబడుచున్నవి.

క్ర.సం.	రుణగ్రహీతల పేరు, ఖాతా సం.లు & బ్రాంచ్ పేరు	కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నంబర్./ మోడల్/తిరిగిన కి.మీ.ల దూరం	రిజర్వుధర & ధరావత్తు	వేలము సమయము	సంప్రదించు వివరములు
1	శ్రీమతి దండుగుల శ్రీ లక్ష్మి ఖాతా నెం. 62458179188 బ్రాంచ్: దిల్‌సుఖ్‌నగర్ (20269)	Honda City 1.5 VXMt(I-DTEC) BSIV / TS08FV0027 - 2015 / Diesel / 91603 KM	రూ. 5,40,000/- / రూ. 54,000/-	ఉ. 11.00 గం. నుండి ఉ. 11.30 గం.ల వరకు	ఎస్‌బి ఫైనాన్షియల్ 7794945463 9989199023
2	మహ్మద్ యూనస్ ఖాతా నెం. 40310565267 బ్రాంచ్: రామక్రిష్ణాపురం (11666)	Nissan Kicks XV Petrol BSVI / TS08HR7120-2021/ Petrol / 37327 KM	రూ. 6,54,500/- / రూ. 65,450/-	ఉ. 11.30 గం. నుండి మ. 12.00 గం.ల వరకు	ఎస్‌బి ఫైనాన్షియల్ 7794945463 9989199023
3	సల్ల సాయి వరుణ్ ఖాతా నెం. 41216528599 బ్రాంచ్: రామక్రిష్ణాపురం	Honda City 5th GEN V MT (I-VTEC) BSVI / TS12EU3303 - 2021 / Petro l/ 4406 KM	రూ. 9,00,000/- / రూ. 90,000/-	మ. 12.00 గం. నుండి మ. 12.30 గం.ల వరకు	కిషోర్ & గోపాల్ 9246826191
4	శ్రీ కంకర్ రోహిత్ రెడ్డి ఖాతా నెం. 41216528599 బ్రాంచ్: రామక్రిష్ణాపురం (11666)	Nissan Kicks XV 1.5 Petrol BSVI/ TS09FLTR3458 - 2022/ Petrol / 10586 KMS	రూ. 8,70,000/- / రూ. 87,000/-	మ. 12.30 గం. నుండి మ. 01.00 గం.ల వరకు	కిషోర్ & గోపాల్ 9246826191
5	రాజేష్ పొట్టిపాటి ఖాతా నెం. 40882249125 బ్రాంచ్: అల్వపురి (20790)	Maruti Xl6 Smart Hybrid ZETA BSVI / TS07JF0312 - 2022 / Petrol / 23259 KM	రూ. 9,00,000/- / రూ. 90,000/-	మ. 01.00 గ